# మబ్బుచాటు వెన్నెల

పి. వరలక్ష్మి




మేడమీద దక్షిణంవైపు గది కిటికీ తలుపులు ఓరగావేసి సందులోంచి పక్క ఇంటి పెంకుటింటివైపు చూడసాగింది. నిర్మలకి రోజూ అలా చూడటం దినచర్యలో ఒక భాగంగా అయింది.

రాత్రి ఏడుగంటలవేళ చిన్న పంచీలో [illegible]మిటో తెచ్చాడు, పక్కింటాయన. వాటి పైన వున్న పూలపొట్లం అతి ప్రేమగా రాధ చేతిలో వుంచాడు. ఆ ప్రేమకి రాధ [illegible] ఏమోగాని నిర్మల కళతప్పోయింది.

కళ్ళు లోతుకుపోయి పీక్కుపోయినట్లున్నా ఆ కళ్ళలో వ్యక్తమవుతున్న ఆరాధనా భావం, ఆపేక్ష చాలదూ, జన్మకి. అనుకుంది—నిర్మల.

ఇద్దరూ లోపలికివెళ్ళిపోయారు. కుంపటి విసరుతున్న చప్పుడు. రాధ బియ్యం కడగటానికి ముందర ఖాళీ స్థలంలో వున్న పంపుదగ్గరకి వచ్చింది. విసురుతున్న చప్పుడు ఆగలేదు.

రాత్రి ఎన్నిగంటలకి వండుకున్నా అదే తిరడి. ఎప్పుడూ వారెటువేసినా ఇద్దరూ కలిసి వేసుకోటంలోనూ, కలిసి తింటంలోనూ వున్న ఆనందానికి సాటి ఏదీ లేదుకదా!

రాధ బియ్యం కడిగి లోపలికి తీసికెళ్ళింది.

నిర్మల కూడ డ్రాయింగురూములోకి వచ్చింది. మనస్సు మరీ వికలమయినప్పుడు తన ప్రాణస్నేహితురాలు విజయ దగ్గర కెళ్ళి కాసేపు కూచోటం అలవాటుగా వుండేది, పెళ్ళికి ముందు. పెళ్ళయిన తర్వాత పుత్తరాలు కూడ ఆ విధంగానే రాయవలసి వస్తోంది.

నిర్మల కాగితం, కలం తీసుకొని విజయకు పుత్తరం రాయసాగింది.

విజయా!

'నీ ఆనందాన్ని ఇతరులతో పంచుకో. దుఃఖాన్ని నీలోనే దాచుకో' అన్నారు. నేను నీ విషయంలో దానికి పూర్తిగా వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నాను. ఎవరికయినా స్నేహితురాళ్ళు మధురస్మృతులుగా మిగులుతారు. నన్ను తలుచుకుంటే నీకు విచారం తప్ప సంతోషం కలిగేది కాదు.

వంటావిడ నన్ను భోజనానికి రమ్మంటోంది. రానన్నానని కోపం. ఫైకేమీ అనలేదనుకో. పనిలేని నాకు ఆకలి కాదు. ఆకలి లేని నేను అన్నం ఎట్లా తినను! అన్నం తినాలంటే మధ్యాన్నం తిన్న టిఫిను అరగాలి. మళ్ళా తెల్లారి లేవగానే టిఫిన్ తినాలి. ఒక్కపూట తినటం మానినా ఆయనకి రిపోర్టు వెళ్ళిపోతుంది. ఆయన్ని 'ఇదివరకు అరిగింది, ఇప్పుడు అరగదా!' అంటారు.

ఇదివరకు, పెళ్ళి అయిన కొత్తల్లో అయితే ఆయన నాతోనే వుండేవారు—రాత్రింబగళ్ళు. అప్పుడు స్వర్గంలాగానే వుండేది, ఇల్లు. ఇప్పుడు ఆయనకి నాకంటె వ్యాపారం ముఖ్యం. పగలనకా, రాత్రి అనకా పనులు, తిరుగుళ్ళు. ఆయన వచ్చేదాకా నాకు నిద్రపట్టదు. ఆ సంగతి ఆయనకీ తెలుసు. 'ఏం చెయ్యమంటావ్! క్షణం ఏమరి వుంటే వ్యాపారం దెబ్బతింటుంది. ఆదెమ్మగారినో, రాముడినో వెంటపెట్టుకొని సినిమాకి వెళ్ళకూడదూ!' అంటారు.

'వాళ్ళతో వెడితే మీతో తిరిగినట్లువుతుందా! మీరు అసలు ఇంటిపట్టునే వుండకపోవటం నాకేం నచ్చలేదు' అన్నాను.

అసలే తిరిగి తిరిగి వచ్చారేమో ఆయన

ముఖంలో కోపం, చికాకు కనపడ్డాయి.

'పాతివ్రత్యం వెలగబెడుతున్నాననుకుంటూ నువ్వు బాధపడి నన్ను బాధ పెట్టకు. సుఖ పడటం చేతకాకపోతే నీ ఖర్మ. నన్ను అన వసరంగా విసిగించకు.' అని అటు తిరిగి పడుకున్నప్పుడు నా మనస్సు ఎంత బాధ పడి వుంటుందో నువ్వు వూహించగలవను కుంటాను. సంవత్సరంపాటు నన్ను తన ప్రాణంలో ప్రాణంగా చూసుకొని ఒక్కసారి పుట్టింటినుంచి రాగానే మార్పు తెచ్చుకున్న మనిషిని నేనే మనాలి! సంవత్సరంపాటు నన్ను అంటి పెట్టుకొని వున్నందువల్ల వ్యాపారం చాలా దెబ్బతిన్నదిట. తన వాళ్లే తనని ద్రోహం చేశారుట. అయితే మాత్రం, మని షిలో ఇంతమార్పు రావటం నేను సహించ లేక పోతున్నాను, విజయా.

ఆయన నాతోపాటు కూచోని వారాని కొకసారి అయినా భోజనం చెయ్యటం లేదు. విందులు ఎక్కువయినయి. మా మూలు విందు భోజనముయినా బాధలేదు. సీసాలు, గ్లాసులు టేబిల్ మీద లేనిదే కాదు. ఇంచుమించు రోజూ నిషాతోనే రాత్రి ఇల్లు చేరతారు. ఆ ముఖం నాకు చూపించలేక, నా ముఖం చూడలేక నన్ను మాట్లాడ నివ్వకుండ, తమ మాట్లాడకుండ జాగ్రత్త పడతారు.

బొంబే నుంచి, లక్నో నుంచి ఇంకా ఎక్కడికి వెళ్లినా నన్ను మర్చిపోకుండా నాకు ఖరీదయిన చీరలు తెస్తారు. విలువ యిన నగలు తెస్తారు. కాని అవి నేను పెట్టుకుంటే చూసి ఆనందించే టైము కూడ ఆయన కుండదు. ఆయన చూసి ఆనందించని పక్షంలో ఆ నగలకి, చీరలకి నేను గడ్డిపోచ విలువకూడ ఇవ్వను. ఆయన తెచ్చిన సంతోషం నాకు ఎక్కడ! తేవటం కూడ వ్యాపారంలో ఒక భాగంగా అనిపి స్తుంది. నేను రాశాను చూడు— మా పక్కింటి ప్రేమికులను గురించి— ఎంత ముచ్చటేస్తుందనుకున్నావ్!

ఇంక వుంటా విజయా! వెంటనే వుత్తరం రాస్తావు కదూ!

నీ

నిర్మల.

* * *

ఇంటి దగ్గర రెండు కార్లు నిలబడి వున్నయ్. ఖరీదయిన పేరొక కారులో నుంచి ఠీవిగా, మత్తుగా; నిర్లక్ష్యంగా; గర్వంగా, హుందాగా, అందంగా దిగాడు, ప్రభాకర్. వెనకాలే పెద్ద, పెద్ద పాకెట్లు, ఖరీదయిన సూట్‌కేసు డ్రైవరు లోపలికి తీసుకెళ్లాడు.

రాధ గట్టిగా ఒక నిట్టూర్పు వదిలింది. నీరసంగా నడిచి వచ్చి వరండాలో గోడ నానుకొని కూచుంది. తన భర్త అంత కంటె అందగాడే, తనను వలచి, వలపించు కున్న రోజుల్లో. ఆ రోజుల్లో తను కూడ నిర్మల కంటె అందగత్తె. ఇప్పుడు తాము వాళ్ల ఇంట్లో పనిమనిషి, డ్రయివరుల కంటె హీనంగా బలహీనంగా బతుకు తున్నారు. అమ్మ, నాన్న చెపితే ఆ కైపులో తను ఏమీ వినలేదు, దరిద్రపు చావు అయినా అది రవితో సుఖంగానే ఏంచుకుంది. అయినా అప్పుడు చదువుకున్న రవికి వుద్యోగం దొరకదని వూహించలేక పోయింది. రవి తనని చేసుకొని దుకాణంలో లెక్కలు రాసి తనని పోషించాల్సి వస్తుం దని ఆలోచించలేక పోయింది. ఏ రెండు వందలో సంపాదించుకొని జాగ్రత్తగా వుండ లేమా అన్న ధీమాయే— అల్లారు ముద్దుగా పెరిగిన తనకి.

పొద్దున పది గంటలకి తిన్న తిండి, ఆకలి మండిపోతోంది. ఇంట్లో వున్న పావు శేరు బియ్యం రాత్రి తామిద్దరికీ సరి పోతుంది. దాంట్లో ఆధరవు చెయ్యాలంటే ఏమీలేదు, ఇంకా టిఫిన్‌చేసే ఆలోచన ఎక్కడ?

రాధ ప్రేమాయణం అక్క కూతురు విజయకు పూర్తిగా తెలుసు. రాధ జీవితం ఎట్లా వుందో తెలుసుకుందామని మూడు వుత్తరాలు రాసింది. ప్రతీ వుత్తరానికి సమాధానం ఇవ్వాలని ఎంతో వుత్సాహంతో తను రాయబోయే మాటలు మనసులో అల్లుకునేది. కాని భర్తనిచూసి ఇరవయి పైసలు పెట్టి కవరు తెమ్మనే ధైర్యం తెచ్చుకోలేకపోయేది.

ఇద్దరూ మూడునెలల కొకసారి ఎంప్లాయి మెంటు ఎక్చేంజ్‌కి వెళ్లి పేర్లు రిన్యూ చేయించుకోటం మాత్రం జరుగుతోంది. రెండుసార్లు రాధకి క్లర్క్ పోస్టుకు ఇంటర్‌వ్యూ వచ్చింది. తను ఎంతో సంతోష పడింది వుద్యోగం వచ్చేస్తున్నట్టే. కాని దానికీ రికమండేషన్లు కావాలని అప్పట్లో తెలీదు.

రాధ, పావుగంటలోనే తిరిగి వెడుతున్న కారును చూసింది. బహుశ నిర్మలమ్మతో ఏదయినా సినిమాకి వెడుతూ వుండి వుండాలి: తనూ, ఆయనా సినిమా చూసి సంవత్సరం కావొస్తోంది. తనూ ఒక మని షేనా! తమకంటె జ్ఞానం లేని కుక్కలు, నక్కలు, ఇంకా పందులూ నయం కదూ! ఛీ! పాడు బతుకు! విన్నడూ ఎంతటి గడ్డు పరిస్థితులలోనూ కంటనీరు పెట్టని రాధ కన్నీళ్లు కార్చసాగింది.

* * *

రాత్రి పది గంటలు.

నిర్మలకి తెలుసు, పక్కా పెంకుటింటా యన అదే టైముకి వస్తాడని. అప్రయ త్నంగా లేచి పక్కయింటివైపు చూడ సాగింది. ఆయన వస్తున్నాడు కానీ ఆయన ముఖం రోజూలాగా లేదు. మొట్టమొదటి సారిగా ఆయనలో దైన్యం చూసింది. ఆ రోజు రాధ కూడ కొత్తగానే కనపడింది. కళ్లల్లో కాంతి. మనిషిలో వుత్సాహం, పెద వుల మీద చిరునవ్వు. ఆ స్థితిలో వున్న రాధని చూడగానే సర్వం మరచి తనూ నవ్వుతూ ఆమె నడుం చుట్టి లోపలికి తీసికెళ్లాడు.

నిర్మల కూడ పక్కమీదికి ఒరిగింది. ఎండాకాలం వంకతో నిర్మల దక్షిణంవైపు నున్న బాల్కనీలో పడుకుంటోంది. రాధ, రవి ఆరుబయట నులకమంచాల మీద రాధ పాత చీరలు పరుచుకొని పడుకుంటారు.

వాళ్లు మాట్లాడుకునే మాటలు, ముఖ్యంగా రాధ మాటలు పూర్తిగా విన పడతయి. రవి అతి నెమ్మదిగా రహస్యం చెబుతున్నట్టు మాట్లాడతాడు.

ఆరోజు భోజనం పావుగంటలోనే పూర్త యినట్టుంది. రాధ, రవి తొందరగానే బయ టికి వచ్చేశారు. రోజూ అయితే మాట్లాడు కుంటూ నెమ్మదిగా తినేవారు.

'మన బాబు అదృష్టం బాగున్నా మీకు వుద్యోగం రావాలి' సిగ్గుతో అంటోంది, రాధ.

'అహ......'

'నాకు పాప వద్దే వద్దు, బాబే కావాలి'.

నిర్మల ఇంక వాళ్ల మాటలు వినలేక పోయింది. రాధ, అందుకేనన్నమాట అంత సంతోషంగా వున్నది.

ఒక వేడి నిట్టూర్పు వదిలింది నిర్మల.

# కొన్ని సామాన్య వ్యాధులకు పథ్యా పథ్యములు

**ఉబ్బు రోగులకు**

**పథ్యాపథ్యములు**

**పథ్యములు—**

ఉబ్బురోగం (బెరిబెరి) గలవారు మంచి ప్రాత దంపుడుబియ్యపు అన్నం తినవచ్చును. కందిపప్పు లేక కట్టు అన్నంలో కలుపుకొని తగుమాత్రం ఆవునెయ్యి వేసుకుని తినవచ్చును. పొట్లకాయకూర, కొయ్యతోటకూర, గలిజేరు కూర, చిర్రికూర, ఎలుకజీడికూర, చాదరాశి కూర, గోబ్బికూర, కాచికూగ తినవచ్చును. ఆవుపాలు, మేకపాలు త్రాగవచ్చును. కార్చిన లేక వండిన మేకమాంసం, పావురం మాంసం తినవచ్చును. రోజూ తగుమాత్రం తేనె త్రాగవచ్చును. దాహమయినప్పుడు బాగా మరిగించి చల్లార్చిన నీరు త్రాగడం శ్రేయస్కరం. తియ్యని పళ్ళు తినవచ్చును.

**అపథ్యములు:—**

చిమిడిన అన్నం, చల్లన్నం, మరబియ్యపు అన్నం, క్రొత్తబియ్యపు అన్నం తినకూడదు. అన్నంలో పెరుగు, మజ్జిగ, తరవాణి వేసుకొని భుజించరాదు. వంకాయకూర, చిక్కుడుకాయకూర, గోరుచిక్కుడుకాయకూర, దోసకాయకూర, కాకరకాయకూర, పథ్యములలో చెప్పినవి కాక మిగిలిన ఆకుకూరలు దుంప కూరలు తినకూడదు. పులుపుపెట్టి వండిన కూరలు తినకూడదు. వంటకాలలో పులుపు కారం బాగా తగ్గించెయ్యాలి. పెసలు, మినుములు, అనుములు, బొబ్బర్లు, నువ్వులు వీని తో చేసే పదార్థాలను తినకూడదు. చింతచిగురు, నిమ్మకాయ, దబ్బకాయ, మామిడి కాయలవంటి పుల్లని పూరగాయలు — పచ్చళ్ళు తినకూడదు. నారింజ, పంపరపనాస వంటి జలుబుచేసే పళ్ళు తినకూడదు. అసలు జలుబు చేసే పదార్థాలేవీ తినకూడదు. తీపి మిఠాయిలు ఎక్కువగా తినకూడదు. మైథునం, చల్లగాలిలో తిరగడం, మంచులో పడుకోవడం, అధికంగా నీరు త్రాగడం, రోజుకి రెండుమూడుసార్లు స్నానం చెయ్యడం మానెయ్యాలి.

**కాసరోగము గలవారికి**

**పథ్యములు:—**

కాసరోగం (దగ్గు) గలవారు మంచి పాత బియ్యపు అన్నంలోగాని, గోధుమ అన్నం పాత బియ్యపు అన్నంలోగాని గోధుమ అన్నం వచ్చును. కందికట్టు, ఉలవకట్టు అన్నంలో కలుపుకొని ఆవునెయ్యి వేసుకొని తినవచ్చును. వరిపేలాలు తినవచ్చును. బీరకాయకూర, నల్ల ఆనబకాయకూర, పొట్లకాయకూర, నేల ములంకాయ కూర, వాకుడుకాయ కూర, లేత ముల్లంగి దుంపలకూర, కూతురు బుడమ ఆకుకూర, కలివింద ఆకుకూర, పాలకూర చిర్రికూర తినవచ్చును. ఉల్లిపాయలు తినవచ్చును. ద్రాక్షపళ్ళు తినవచ్చును. మేకపాలు త్రాగవచ్చును. పల్చని ఆవు మజ్జిగ అన్నంలో కలుపుకొని భుజించవచ్చును. పటిక పంచదార వాడడం మంచిది. తగు మోతాదులో తేనె త్రాగవచ్చును. దాహమయినప్పుడు బాగా మరిగించి చల్లార్చిన నీరు త్రాగడం మంచిది.

**అపథ్యములు:—**

పిష్టాన్నం తినకూడదు. పెసలు, మినుగులు, అనుములు వీనితో చేసే పదార్థాలు తినకూడదు. గేదెపాలు, ఆవుపాలు— వీని పెరుగు త్రాగకూడదు. చమురుగల పదార్థాలు తినకూడదు. శీతల, శ్లేష్మకర పదార్థాలు, ఫలాలు తినకూడదు. పాయసం త్రాగకూడదు. మైథునం, చల్లని నీళ్లతో స్నానం, అభ్యంజనం, మంచు గాలిలో తిరగడం పడుకోవడం మానెయ్యాలి.

**సేకరణ : ఆకుండి నారాయణమూర్తి**

## మబ్బుచాటు వెన్నెల

తనకి తల్లి అయ్యే అదృష్టమయినా కలగలేదు. నిజానికి పిల్లలే వుంటే తనకి బాధే లేదు. వాళ్ళతో కాలక్షేపం చేస్తూ, వాళ్ల భవిష్యత్తును చక్క దిద్దటంలో కృషి చేసేది. అయినా పిల్లలెట్లా పుడతారు తనకి! అప్రయత్నంగా చిన్న నవ్వుతో పాటు పిచ్చి కలిగింది—'ఎట్లా పుడతారే పిల్లలు ఎట్లా పుడతారే' అన్నపాట జ్ఞాపకం వచ్చి.

హఠాత్తుగా నిర్మల దగ్గరకి వచ్చిన ప్రభాకర్ చాలాకాలం తర్వాత ఆమె ముఖంలో నవ్వుచూసి సరదాపడి 'ఏమిటి విశేషం?' అన్నప్పుడు.

అప్యాయతకి నోచిపోయిన నిర్మల పక్కింటి ప్రేమికులను గురించి, వాళ్ళ మాటలు చెప్పకుండ వుండలేకపోయింది. ప్రభాకర్ నవ్వుతూ అంతా విన్నాడు.

బయట కారు హారన్ రెండుమూడుసార్లు మోగింది.

ప్రభాకర్ అయిష్టంగానే లేచి 'నేను అర్జంటుగా బొంబాయి వెడుతున్నాను నిర్మలా. వచ్చేసరికి పదిహేను రోజులయినా కావచ్చు, నీతో చెప్పిపోదామని వచ్చాను. ఇంకో ఆయన కూడ బయట కార్లో వున్నాడు.'

నిర్మలకి ఈ మాటలు కొత్త కాదు. కాని ఈరోజు అవే మాటలు నిర్మలకి ఈటెల్లా పొడుచుకున్నాయి.

* * *

ఆ మరునాడు పుదయం రాధ, రవి నిద్ర నించి కాకుండ పక్కలమీదనుంచి విచారంగా లేచారు.

రాత్రంతా నిద్రలేకుండ సంతోషంగా గడిపిన రోజులు ఎన్నో వున్నాయి. కాని నిద్రలేకుండా విచారంగా గడిపిన రాత్రి ఇది ఒక్కటే.

రవి ముఖం కడుక్కొని లేని కాఫీకోసం ఎదురుచూడకుండ అరిగిపోయిన చెప్పు లేసుకొని లుంగితోనే బయలుదేరాడు బజారుకి.

'ఏమండీ!'

దుఃఖం మింగుకొంటూ పిలిచింది రాధ.

'ఏమిటి రాధా?' ప్రేమగా అడిగాడు రవి.

'మీ నిర్ణయానికి తిరుగులేదా? నేను చెప్పినట్లు చెయ్యరా?'

'రాధా! ఒకటికి వందసార్లు నేను చెప్పేది ఇదే. గర్భంతోవున్న నిన్ను తిండి పెట్టక మాడ్చలేను. పోయిన, ఆ లెక్కలు రాసే పనికోసం బాధపడటమూ నాకిష్టం లేదు. ఉద్యోగం దొరికేవరకు రిక్షా తొక్కుతాను. అంతకంటే ఈ పరిస్థితిలో చెయ్యగలిగినది ఏమీలేదు.

రాధ ఏడుస్తూ మంచాని వున్నది. రవి దగ్గరకొచ్చి ఎడంచెయ్యి వీపుమీదవేసి అప్యాయంగా నిమురుతూ కుడిచేతో కన్నీళ్ళు తుడిచాడు. ఒక్కసారిగా బావురుమని రవిని గట్టిగా కావలించుకుంది. రవి కళ్ళవెంట కూడ నీళ్ళు రాలాయి. ■